తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
మంగళవారం | 2 ఏప్రిల్ 2024
పేజీలు : 08
Follow :



- తెలుగు రాష్ట్రాల్లో ఎండల తీవ్రత
- నిప్పుల కుంపటిగా మారడంలో బెంబేలు
- మరో రెండుమూడు రోజులు ఇదే పరిస్థితి

# ముదురుతున్న ఎండలు

**హైదరాబాద్, ఏప్రిల్ 1 (జనం సాక్షి ) :** తెలుగు రాష్ట్రాల్లో ఎండల తీవ్రత కొరసాగుతోంది. ఎండలు తీవ్రరూపం దాల్చడంతో జనం బెంబేలెత్తుతున్నారు.ఉదయం 12 గంటలు దాటితే ఎండలు నిప్పుల కుంపటిని తలపిస్తున్నాయి. మరో మూడు రోజులు రికార్డు స్థాయిలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు అంటున్నారు. రాగల మూడు రోజులు సాదారణం కంటే 2 నుంచి 4 డిగ్రీల వరకు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని హెచ్చరించారు. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, నిర్మల్, జగిత్యాల జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతులు నమోదు అయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.రాష్ట్రంలో ఎండలు తీవ్రమవు తున్నాయి. ఉదయం నుంచే వేడిగాలులు వీస్తున్నాయి. దక్షిణ తెలంగాణలో సాధారణం కంటే ఎక్కువగా మిగితా 2లో



## పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి

- కోర్టు ఆటంకాలను తొలగించి ఉపాధ్యాయుల బదిలీలు,పదోన్నతుల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలి
- విద్యావంతుల వేదిక నాయకులు రవీందర్ గౌడ్, గౌరారం గోపాల్



**కొడంగల్ ఏప్రిల్ 01(జనం సాక్షి):** ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచిన ఉద్యోగుల, ఉపాధ్యాయుల, పెన్షనర్ల అన్ని రకాల బిల్లులను చెల్లించాలని విద్యావంతుల వేదిక పక్షాన సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాగ్ లింగంపల్లిలో ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రొఫెసర్ కోదండరాం గారికి వినతిపత్రం అందజేస్తూ పలువురు మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు వివిధ వ్యక్తిగత , ఆరోగ్య అవసరాల కోసం జిపిఎఫ్, టిఎస్ జిఎల్ఐ రుణాల కోసం దరఖాస్తు చేసుకొని సంవత్సరం దాటినా బిల్లులు చెల్లించకపోవడం సరికాదని వెంటనే చెల్లించాలని కోరారు. పదిహేను వాయిదాల పిఆర్సీ బకాయిలను, మిగితా 2లో



## ఆధ్యాత్మిక బావాలు అలవర్చుకోవాలి
## భక్తిలోనే ముక్తి మార్గం

మాజీ మున్సిపల్ చైర్మన్ కోట్రిక్ విజయలక్ష్మి.

## భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్టాపన ఉత్సహాలు

శ్రీ శివ సీతారామ విగ్రహ ప్రతిష్టాపన

భక్తిశ్రద్ధలతో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన భక్తులు





## బిఆర్ఎస్ నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం

ముఖ్య అతిధిగా హాజరైన మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి, ఎమ్మెల్సీ సురభి వాణిదేవి మెయిన్‌లో

# ఆద్యాత్మిక బావాలు అలవర్చుకోవాలి.

తాండూరు ఎప్రిల్ 1(జనంసాక్షి)ప్రతిఒక్కరు ఆద్యాత్మిక బావాలు అలవర్చుకోవాలని మాజీ మున్సిపల్ చైర్మన్ కోట్రిక్ విజయలక్ష్మి పేర్కొన్నారు.సోమవారం కొండ మాధవరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొండ మాధవరెడ్డి శతజయంతి ఉత్సవాల సందర్భంగా తాండూరు పట్టణంలోని శివాజీ చౌక్ సమీపంలో ని శ్రీ పాండురంగ దేవాలయంలో గీతా యజ్ఞము గీతా పారాయణము మరియు అన్నదాన ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగలక్ష్మి ,అంజిల్ రెడ్డి. శివానంద స్వామి, దామరచడ్ శంకర్ జి స్వామి , మాజీ మున్సిపల్ చైర్మన్ కోట్రిక్ విజయలక్ష్మి, హాజరయ్యారు. ముందుగా ఆలయంలో ఆద్యాత్మిక ప్రవచనాలు వినిపించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ కోట్రిక్ విజయలక్ష్మి మాట్లాడుతూ ఆద్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లబిస్తుందన్నారు. భక్తి భవనతోనే ముక్తి మార్గం లబిస్తుందన్నారు. గీతా పారాయణంలో పాల్గోనడం పాండురంగస్వామి కృప అన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులను దృష్టిలో పెట్టుకుని అన్నవితరణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సాహుశ్రీలత, ఆలయ ధర్మకర్త మేడిశెట్టి చంద్రకళ జగన్నాథం , గీతా పారాయణ భక్తబృందం తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుల దాడి కేసులో నిందితుల అరెస్ట్

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 1 (జనం సాక్షి)**
ఆదివారం అత్తాపూర్ కు చెందిన సయ్యద్ ముస్తఫా అలీ అనే యువకుడు అతని స్నేహితుల మధ్య జరిగిన గొడవలో ఇద్దరు స్నేహితులను అరెస్టు చేశామని అత్తాపూర్ ఇన్స్పెక్టర్ వెంకట్రాంరెడ్డి తెలిపారు.మద్యం మత్తులో సయ్యద్ ముస్తఫా అనే వ్యక్తి పై తలపై బీర్ బాటిల్‌తో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన అయాన్, అఫాన్‌లను పోలీసులు అరెస్టు చేసి నిందితుల నుంచి పదునైన కత్తి, గాజు జగ్గు స్వాధీనం చేసుకున్నారు.

# పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి

సరెండర్ సెలవుల బకాయిలను వెంటనే విడుదల చేయాలని, 2022 ,2023 సంవత్సరాలలో ఎస్ఎస్సి స్పాట్ విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు వెంటనే పైకం చెల్లించాలని, ఎయిడెడ్ ఉపాధ్యాయులకు, సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రతి నెలా మొదటి తేదీన వేతనాలు చెల్లించాలని కోరారు. బదిలీ అయిన ఉపాధ్యాయులను ఏప్రిల్ 23వ తేదీన రిలీవ్ చేయాలని కోరారు. విద్యాసంవత్సరం ప్రారంభం నాటికల్లా ప్రతి పాఠశాలలో స్కావెంజర్లను నియమించాలని,ఖాళీగా ఉన్న పోస్టులలో విద్యా వాలంటీర్లను నియమించాలని , నమోదు పెంపు కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని ప్రభుత్వానికి సూచించారు.

# మహిళా మండలి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**ఎల్బీనగర్ , ఏప్రిల్1, (జనం సాక్షి) :**
శ్రీ వైష్ణవి జనప్రియ మహిళా మండలి ఆధ్వర్యంలో విజయవాడ ప్రధాన రహదారి ప్రక్కన చింతలకుంట పై షోరూం ప్రక్కన చలి వేంద్రం ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండలి అధ్యక్షురాలు జ్యోతి సాయి మాట్లాడుతూ ఎండాకాలం బాటసారులు, వాహనచోదకుల దాహార్తిని తీర్చేందుకు దశాబ్దకాలం పైగా ప్రతి సంవత్సరం రెండు నెలలుపాటు సభ్యుల, దాతల సహకారంతో చలివేంద్రం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఉగాది కూడా దాటకమునుపే 40డిగ్రీల సెల్సియస్ మార్క్ దాటుతున్న నేటి భయానక వాతావరణంలో భూమాత కాలుష్యం, ప్రజల ఆరోగ్యం, లోపిస్తున్న పచ్చదనాన్ని దృష్టిలో ఉంచుకుని ప్లాస్టిక్ గ్లాసుల స్థానంలో మట్టిలో త్వరగా కలిసి పోయే పేపర్ గ్లాసులు, ప్రాణం తీసేసిన పూల బొకేల స్థానంలో పచ్చదనాన్ని పెంచే పూల మొక్కలను అతిథులకు అందిస్తూ ఆదర్శంగా నిలిచారు. శ్రీ వైష్ణవి జనప్రియ మహిళా



మండలి ప్రతినిధులు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఈశ్వరమ్మ యాదవ్, తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు వేములయ్యగౌడ్ లతో కలిసి జాగృతి అభ్యుదయ సంఘం చైర్మన్ భావన శ్రీనివాస్ మహిళా మండలి ప్రతినిధులు భాగ్యలక్ష్మి, పద్మ, శశికళ, అనుపమలతో పాటు జనప్రియా హోమ్స్ నివాసులు పాల్గొన్నారు.

# నిరంతరం గోమాత సేవలో తరించాలి

- **వేసే కాలనీ దృష్టిలో ఉంచుకొని సమయానికి నీరు పశుగ్రాసం అందజేయాలి**
- **ఆర్బిఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి**

తాండూరు ఏప్రిల్ 1(జనంసాక్షి) నిరంతరం గోమాత సేవలో నూతన అధ్యక్ష కార్యదర్శులతో పాటు కమిటీ సభ్యులు సేవ చేసుకోవాలని ఆర్బిఓఎల్ సీఈవో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం తాండూర్ గోశాల సేవా సమితిలో నూతనంగా ఎన్నుకొబడిన అధ్యక్ష కార్యదర్శులను మరియు కమిటీ సభ్యులను ఆర్బిఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గోశాలలో గోవులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా నూతన అధ్యక్ష కార్యదర్శులు తగిన జాగ్రత్తలు వహించాలని సూచించారు. గోవులపై ప్రత్యేక దృష్టి



సారించి వాటి ఆలన పాలన పై శ్రద్ధ వహించాలన్నారు.అదేవిధంగా గోమాత సేవలో నిరంతరం తరించాలని అన్నారు. అదేవిధంగా వేసవికాలం దృష్టిలో ఉంచుకొని గోవులకు ఉదయం సాయంత్రం వేళలో నీటితోపాటు పశుగ్రాసం అందజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గోశాల నూతన అధ్యక్ష కార్యదర్శులు, కమిటీ మెంబర్లు తదితరులు ఉన్నారు.

# కాటేదాన్‌లో అగ్నిప్రమాదం

## పత్తి ప్యాకింగ్ గోడౌన్‌లో చెలరేగిన మంటలు

హైదరాబాద్,ఏప్రిల్1(ఆర్ఎన్ఎ): రంగారెడ్డి జిల్లా రాజేంద్ర నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అత్తాపూర్ లోనూ అగ్నిప్రమాదం జరిగింది. అత్తాపూర్‌లోని పత్తి ప్యాకింగ్ గోడౌన్‌లో మంటలు చెలరేగాయి.దీంతో అందులో పనిచేస్తున్నవారు భయంతో బయటకు పరుగులు తీశారు. పత్తిని మంటలు అంటుకుని మంటలు భారీగా చెలరేగడంతో స్థానికులు అగ్నిమాపక సిబ్బందిని సమాచారం అందించారు. దీంతో ఘటనా స్థలికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటనలో భారీగా ఆస్థినష్టం జరిగినట్లు వెల్లడించారు. అయితే షార్ట్ సర్క్యూట్ తోనే మంటలు చలరేగాయని అనుమానం వ్యక్తం చేన్నారు. ఈ ప్రమాదాలకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.ఇక మరోవైపు హైదరాబాద్ పాతబస్తీలో అగ్నిప్రమాదం జరిగింది. ఆదివారం రాత్రి చార్మినార్ సమీపంలోని యునాని ఆస్పత్రిలో ట్రాన్స్‌ఫార్మర్ పక్కనే ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. దీంతో దుకాణదారులు, ప్రజలు భయంతో పరుగులు తీశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.తాజాగా మైలార్దేవుపల్లి పరిధి కాటేదాన్ పారిశ్రామికవాడలో భారీ



అగ్నిప్రమాదం చోటుచేసుకున్న విషయం తెలిసిందే. పహల్ ఫుడ్ బిస్కెట్స్ పరిశ్రమలో తెల్లవారుజామున ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఫైర్ ఇంజిన్ల సాయంతో అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులో తీసుకున్నారు. దట్టమైన పొగలతో స్థానికుల ఉక్కిరిబిక్కిరి అయ్యారు. మిషనరీ, బిస్కెట్ తయారీ ముడిసరుకు పూర్తిగా మంటల్లో కాలి బూడిదయ్యాయి. దీంతో కోట్లల్లో ఆస్తినష్టం వాటిల్లినట్లుగా అంచనా వేస్తున్నారు అధికారులు. సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం జరిగినట్లు అనుమానం వ్యక్తం చేశారు.

# ముదురుతున్న ఎండలు



వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నదని హెచ్చరించింది. రాష్ట్రంలో ఎండలు తీవ్రమై గాలిలో తేమతగ్గిందని వాతావరణ కేంద్రం తెలిపింది. గాలిలో తేమ శాతం తగ్గడంతో పొడిగాలులు వీస్తున్నాయని వివరించింది. ఈ నెలలో ఎండలు అధికంగానే ఉంటాయని, తెలిపింది.

దీంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. రాష్ట్రంలో సగటున 40 డిగ్రీల పైనే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. పలు జిల్లాల్లో 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు రికార్డ్ అవుతున్నాయి. రాబోయే 5 రోజులు ఉష్ణోగ్రతలు మరింత పెరగనున్నాయని వాతావరణ శాఖ అధికారులు చెప్పడం ఆందోళనకు గురి చేస్తోంది. ఎండల తీవ్రత దృష్ట్యా తెలంగాణలోని 15 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ.

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో భానుడు భగభగమంటున్నాడు. కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాలలో వచ్చే మూడు రోజులు ఎండలు మరింత పెరుగుతాయని.. వడగాల్పులు వీస్తాయని వాతావరణ శాఖ ప్రకటించింది. గరిష్ట పగటి ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలకు చేరుకునే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం కరీంనగర్ జిల్లాలో 41.7 డిగ్రీలు, జగిత్యాల జిల్లాలో 41.8, పెద్దపల్లి జిల్లాలో 40.6, రాజన్న సిరిసిల్ల జిల్లాలో 41.5 డిగ్రీల సెల్సియస్ గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కనిష్ట ఉష్ణోగ్రతలు కూడా 32.9 డిగ్రీల సెల్సియస్ పెరగటంతో ఉక్కపోత పెరిగిపోతోంది.

- తెలంగాణలో సగటున 40 డిగ్రీల పైనే ఉష్ణోగ్రతలు నమోదు
- పలు జిల్లాల్లో 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు
- రాబోయే 5 రోజులు మరింత పెరగనున్న ఉష్ణోగ్రతలు
- తెలంగాణలోని 15 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్
- ఉత్తర తెలంగాణ జిల్లాలకు అధికంగా వడగాల్పుల ముప్పు
- ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాలకు ఆరెంజ్ అలర్ట్
- నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్లకు ఆరెంజ్ అలర్ట్
- కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్
- మహబూబ్ నగర్, నారాయణపేట, వనపర్తి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్
- గద్వాల్, నాగర్ కర్నూల్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్

# భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సహాలు

తలకొండపల్లి ఏప్రిల్ **01(జనంసాక్షి):**
తలకొండపల్లి మండలం చిపునుంతల గ్రామంలో శ్రీ శివ సీతారామ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. సోమవారం నూతన దేవాలయంలో ప్రధాన అర్చకులు వేద మంత్రోచ్ఛరణల మధ్యన బజాంత్రీ లతో స్వామివారిని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ధ్వజశికర దేవతామూర్తులు యంత్ర ప్రతిష్ట విగ్రహ ప్రతిష్ట,భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో పీఠాధిపతి శ్రీ విరుపాక్ష విద్యా రమ్య భారతి మహాస్వామి వారి కరకమలామూలచే విగ్రహ ప్రతిష్టాపన చేశారు.గత మూడు రోజుల నుంచి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సకల సౌకర్యాలు ఏర్పాటు చేశారు.వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులకి అన్నదాన కార్యక్రమం నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి,తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్,కడ్తాల్ జెడ్పిటిసి దశరథ నాయక్,కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్మన్ ఎడ్మాసత్యం,దేవాలయాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు వీరిని సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మాజీ వైస్ ఎంపీపీ సువర్ణ జనార్ధన్ రెడ్డి,మాజీ సర్పంచ్ నరోత్తం రెడ్డి,మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు గుజ్జుల మహేష్,మాజీ సర్పంచ్ బండి రఘుపతి,మాజీ ఉపసర్పంచ్ లక్ష్మీదేవి దేవేందర్ యాదవ్,సినియర్ నాయకులు బత్తుల బాల కుమార్ గౌడ్,మాజీ సర్పంచ్ వెంకటయ్య,నీలకంఠం మహేష్,ఎర్ర నరసింహారెడ్డి సుదర్శన్ గౌడ్,భక్తులు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నిజ జీవిత అనుభవాలు కల్పించడమే విజ్ఞాన విహార యాత్ర లక్ష్యం

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 01(జనం సాక్షి) :**
విద్యార్థులకు చారిత్రక వైజ్ఞానిక అంశాలను తెలియజేయడమే విజ్ఞాన విహార యాత్ర లక్ష్యమని నందివనపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏవీ రామశాస్త్రి అన్నారు. పీఎం శ్రీ పథకం కింద మంజూరైన నిధులతో ఆదివారం నాడు విద్యార్థులను హైదరాబాద్ లోని పలు చారిత్రాత్మక, వైజ్ఞానిక ప్రాంతాలకు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. పీఎం శ్రీ వంటి పథకాలు పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. విజ్ఞాన విహార యాత్రలు విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించడానికి, గతానికి వర్తమానానికి గల సంబంధం, మానవ పరిణామ క్రమం, మానవ మేధో వికాసం, జీవ వైవిధ్యం వంటి అంశాలపై అవగాహన పొందుతారని పేర్కొన్నారు విహార యాత్రలో భాగంగా నెహ్రూ జూలజికల్ పార్క్, సాలర్జంగ్ మ్యూజియం, తెలంగాణ అమరవీరుల స్మారక చిహ్నం, ట్యాంక్బండ్, నూట యాభై



రెండు అడుగుల అంబేద్కర్ విగ్రహం వంటి ప్రాంతాలను సందర్శించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు రమావత్ కిషన్, నన్నపనేని శ్రీలత, ఆకుల పద్మశ్రీ, తన్నీరు మల్లీశ్వరి, రావి విజయరాణి, కొంపొజు మురళీధర్, బోజయ్య కలకొండ, కేతావత్ అజయ్ రాథోడ్, లక్ష్మణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంటి పన్ను చెల్లింపుదారులకు ఈనెల 10వ తేదీ వరకు గడువు



**శంషాబాద్, ఏప్రిల్ 1 (జనంసాక్షి) :** శంషాబాద్ మండల పరిధిలోని ఇంటి పన్ను చెల్లించేవారికి ఈనెల 10వ తారీఖు వరకు గడువు పెంచారు. మండల పంచాయతీ అధికారి ఉషాకిరణ్ ప్రకటనలో తెలుపుతూ శంషాబాద్ మండల పరిధిలోని పలు గ్రామపంచాయతీలకు సంబంధించిన ఇంటి పన్ను చెల్లించే వారికి ఈనెల 10వ తారీఖు వరకు గడువు ఉందన్నారు. ఈనెల 10వ తారీఖు వరకు ఇంటి పన్ను చెల్లించి గ్రామాల అభివృద్ధికి దోహదపడాలని కోరారు.

# పోచమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్టాపన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద

**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 1 (జనం సాక్షి) :**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని విజయపురి కాలనీలో పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన, ధ్వజస్తంభ ప్రతిష్ట, బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ దేవతలను పూజించడం తెలంగాణ ప్రజల సాంప్రదాయంగా కొనసాగుతుందన్నారు. అమ్మవారి ఆశీస్సులతో అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ విజయ శేఖర్ గౌడ్, బి ఆర్ ఎస్ డివిజన్ అధ్యక్షులు ఎర్ర శంకరయ్య, ఎండి రియాజ్, మల్లం శ్రీనివాస్ గౌడ్, బాలు నేత, శ్రీధర్, సుజాత, మహేష్, చంద్రశేఖర్ గౌడ్, శశి నరసింహ గౌడ్, జిల్లా లక్ష్మీనాథ్, భాస్కర్ గౌడ్, గణేష్, శ్రీనివాస్, మదన్ గౌడ్, ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణ తరగతులకు గైర్హాజరు అయిన వారికి షోకాజు నోటీసులు

**జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్**

**హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 01(జనంసాక్షి):**
పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో హైదరాబాద్ జిల్లాలో అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో పిఓ, ఏపిఓలకు ఏప్రిల్ 1,2 తేదీలలో రెండు రోజులపాటు 15 కేంద్రాల్లో శిక్షణ ఇవ్వడానికి ప్రతిపాదించడం జరిగినది.ఏప్రిల్ 1వ తేదీన 6000 మందికి శిక్షణ తరగతులు ఏర్పాటు చేయగా అందులో 1153 మంది గైర్హాజరు అయినారు. ఈ నేపథ్యంలో జిల్లా ఎన్నికల అధికారి గైర్హాజరైన వారిపై చర్య తీవ్రంగా పరిగణించి వారికి షోకాజ్ నోటీస్ ఇవ్వడం జరిగినది. దానితో పాటు ఎఫ్ఐఆర్ నమోదు చేయలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారి చేశారు.ఎన్నికల విధుల పట్ల అలసత్వం వహించిన అధికారులకు ఇదే పరిస్థితి ఎదురవుతుందని జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ హెచ్చరించారు.

# నార్సింగ్ పీఎస్ పరిధిలో రెచ్చిపోయిన ముఠా నిందితుల అరెస్ట్

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 1(జనం సాక్షి)** నార్సింగ్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెచ్చిపోయిన పోకిరి ముఠా లోని ఇద్దరు నిందితులనుఅరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన పోలీసులు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం గండిపేట మండలం పుప్పాలగూడ చెందిన నాయకి రాముడు ఫిర్యాదు ప్రకారం తన కూతురు మార్చి 31న మధ్యాహ్నం 2 గంటలకు తన కుమార్తె బాధితురాలు ఎ1 గా సురేష్ జనరల్ స్టోర్‌కి పంపినట్లు పేర్కొన్నాడు. అక్కడ సురేష్ అనే వ్యక్తి బహిరంగ ప్రదేశంలో తన కూతురిపై బకెట్ నీళ్లు పోసి ఆమెతో అసభ్యంగా ప్రవర్తించాడు. ఏడుస్తూ ఫిర్యాదుదారుడి వద్దకు వెళ్లి జరిగిన విషయాన్ని వివరించింది. మద్యం మత్తులో ఉన్న తన కూతురి తో అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తులను అడిగేందుకు ఫిర్యాదుదారు వెళ్లాడు. ఫిర్యాదుదారుడిపై అసభ్య పదజాలంతో ఉపయోగించి,అదే రోజు 7.30 గంటలకు ఫిర్యాదుదారుడు తన కాలనీ ప్రెసిడెంట్‌కి ఫోన్ చేసి తన ఇంటికి వచ్చి సమస్యను పరిష్కరించుకోవాలని అడిగాడు, అయితే అతను ఫిర్యాదుదారుని కొడుకులు మాట్లాడుతున్నప్పుడు అశోక్ కిరాణా జనరల్ స్టోర్ దగ్గరకు వచ్చి మాట్లాడాలని మాత్రమే కోరాడు. ప్రత్యర్థి వ్యక్తులతో వెంకటేష్ అనే వ్యక్తి మీరు మా అమ్మాయిపై నీళ్లు పోశారని అడగడం తో నే ,శ్రీధర్ వెంకటేష్ ను చురుగ్గా కొట్టాడు తాగిన స్థితిలో ఉన్న సురేష్ వర్గం ఫిర్యాదుదారుని కుటుంబంపై దాడి చేశారు. . అతను పరిస్థితి నుండి తప్పించుకున్నాడు కానీ దురదృష్టవశాత్తు అతని భార్య గాయపడింది. అనంతరం ఫిర్యాదుదారుని భార్య, కుమార్తె ఫిర్యాదు చేసేందుకు నార్సింగి పోలీస్ స్టేషన్‌కు వెళ్లగా, ఫిర్యాదుదారుడు ఇంట్లో ఒంటరిగా ఉండి అశోక్ కిరాణా జనరల్ స్టోర్ సమీపంలో కూర్చున్నాడు. ఇంతలో ప్రవీణ్ ఫిర్యాదుదారుడిపై కత్తితో దాడి చేసి హత్య చేయాలనే ఉద్దేశంతో ఫిర్యాదుదారుని గొంతు కోసి పారిపోయాడు.పై విషయాల ఆధారంగా యుఎస్ ఐపీసి సెక్షన్ 307, 354, 354 డి, 334 కేసు నమోదు చేసి నిందితులు ఎ1 గా సురేష్ ను, ఎ2 గా ప్రవీణ్ ను అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్ కు తరలించారు. మిగితా నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# 50 వేల విలువగల గంజాయి స్వాధీనం

**పట్టణ సిఐ జి.సంతోష్ కుమార్**

**తాండూరు ఏప్రిల్ 1(జనంసాక్షి)**




సుమారు రూ. 50 వేల విలువగల గంజాయి స్వాధీనం చేసుకోవడం జరిగిందని పట్టణ సిఐ జి.సంతోష్ కుమార్ తెలిపారు. సోమవారం తాండూరు పట్టణంలోని విల్లేమూన్ చౌరస్తా వద్ద సమాచారం మేరకు పట్టణంలో ని రహ్మత్ నగర్ లోనివాసం ఉంటున్న మహమ్మద్ యునస్ తండ్రి ఖాజా మియా, వయస్సు 45 సం, వృత్తి డ్రైవర్ అనే వ్యక్తి గంజాయి విక్రయిస్తుండగా పట్టణ సిఐ జి.సంతోష్ కుమార్,పట్టణ ,ఎస్ఐ ఎం.కాశీనాథ్, ఎస్ ఐ మరియు సిబ్బంది తోక పట్టుకొని అతని వద్ద నుండి 2 కిలోల ఎండు గంజాయి స్వాధీనం చేసుకోవడం జరిగిందని సిఐ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ సంతోష్ కుమార్ మాట్లాడుతూ నిందితుని పైన కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్ పంపించడం జరుగుతుందని వెల్లడించారు.నిందితుడు గంజాయినీ బీదర్ నుండి కొనుగోలు చేసుకొని వచ్చి తాండూర్ లో విక్రయిస్తున్నాడు మరియు పట్టుబడిన గంజాయి విలువ సుమారు 50 వేల రూపాయల వరకు ఉంటుందని తెలిపారు. చట్టవిరుద్ధమైన మత్తు పదార్థాలు విక్రహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# వెంకటేశ్వర కాలనీలో మంచినీటి సమస్య పరిష్కరించండి

- మేనేజర్‌కు వినతి పత్రం అందించిన కాలనీవాసులు

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 1 (జనం సాక్షి):**
బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 1వ వార్డు వెంకటేశ్వర కాలనీలో మంచినీటి సమస్య పరిష్కరించాలని కాలనీవాసులు స్థానిక కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్‌తో కలిసి హెచ్ఎండబ్ల్యూఎస్ మేనేజర్ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ జలమండలి అధికారులు మంచినీటి పైపులు కాలనీ వరకు తెచ్చి మధ్యలో ఆదర్శ కోర్ట్ నుంచి పాపాలాల్ స్వీట్ షాప్ వరకు 450 మీటర్ల పైప్ లైన్ పనులు



ఎన్నికల కోడ్ తో నిలిపివేయడంతో ఎండాకాలంలో ప్రజలు తీవ్ర అవస్థ పడుతున్నారు.కనీసం ఉచిత మంచి నీటి ట్యాంకర్ కూడా అనుమతి లేకపోవడంతో పేద బడుగు వర్గాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తూ కార్యాలయంలో మంచినీటి ట్యాంకర్ తో నీటిని సరఫరా చేయాలని కోరారు.

# బిఆర్ఎస్ పార్టీ నుండి అసెంబ్లీ స్పీకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన టేకులపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు అరవింద్ గౌడ్


**మోమిన్ పేట ఏప్రిల్ 01 (జనం సాక్షి) :**
టేకులపల్లి గ్రామ కమిటీ వి.ఆర్.ఎస్ అధ్యక్షుడు అరవింద్ కుమార్ గౌడ్ తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల



నియోజకవర్గం అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేద్దామని ఆయన అన్నారు డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించడం కోసం ప్రతి పార్టీ కార్యకర్త వీర సైనికుని వలె పనిచేసిన చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో టేకులపల్లి మాజీ ఉపసర్పంచ్ పట్లోళ్ల మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మహేందర్ చారి మాజీ ఎంపిటిసి భాస్కర్ కొండాపురం చాంద్ పాషా జలీల్ పాష గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఘనంగా కాసు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

- ఒక సంకల్పంతో ప్రజాసేవ చేస్తున్న ప్రజా నాయకుడు
- దేవుని పడకల్ మాజీ సర్పంచ్ కాడమోని శ్రీశైలం



**తలకొండపల్లి ఏప్రిల్01(జనంసాక్షి):**
శతాబ్ది టౌన్షిప్ మేనేజింగ్ డైరెక్టర్ జననేత కాసు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు అభిమానుల సమక్షంలో తన స్వగృహంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదినం పురస్కరించుకొని దేవుని పడకల్ మాజీ సర్పంచ్ కాడమోని శ్రీశైలం ఆధ్వర్యంలో ప్రత్యేకంగా తయారు చేయించిన కేకును శ్రీనివాస్ రెడ్డి,తో కట్ చేయించి పూలమాల శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ శ్రీనివాస్ రెడ్డి తన సొంత డబ్బులు వెచ్చించి గ్రామాలకు మౌలిక సదుపాయాలను కల్పిస్తూ,నిరుపేదలకు ఆపద సామాన్యంలో ఆర్థికంగా తాను రాబోవు కాలంలో రాజకీయంగా ఆర్థికంగా ఉన్నత స్థానానికి చేరుకొని ప్రజాసేవ చేయాలని అన్నారు.దేవుడు ఆయనకు మంచి ఆయురారోగ్యాన్ని ప్రసాదించాలని ప్రజలకు మరింత సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు వెళ్లాలని,ఆయన సేవలు మరింత విస్తరించాలని ఈ సందర్భంగా కోరారు..ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సత్యం,శీను,తదితరులు పాల్గొన్నారు.

# నవోదయ, సైనిక్ ఫలితాల్లో యూనివర్సల్ కోచింగ్ సెంటర్ ప్రభంజనం

- మరోమారు విజయకేతనం ఎగురవేసిన యూనివర్సల్ కోచింగ్ సెంటర్
- నవోదయ, సైనిక్ ఫలితాల్లో సీట్లు సాధించిన 18 మంది విద్యార్థులు
- గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడమే తమ లక్ష్యం
- 18 మంది విద్యార్థులు నవోదయ, సైనిక్ సీట్లు సాధించడం హర్షణీయం
- యూనివర్సల్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ ఎ.బాలరాజ్

**ఇబ్రహీంపట్నం, ఎప్రిల్ 1 ( జనంసాక్షి ) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ప్రకటించిన నవోదయ విద్యాలయ, ఆల్ ఇండియా సైనిక్ ఫలితాల్లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలోని యూనివర్సల్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. నవోదయ విద్యాలయ, సైనిక్ విడుదల చేసిన ఫలితాల్లో తమ యూనివర్సల్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను చాటుకున్నారని యూనివర్సల్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ ఎ. బాలరాజ్ తెలిపారు. మొత్తం యూనివర్సల్ కోచింగ్ సెంటర్ నుంచి 8 మంది విద్యార్థులు సాయిశశివర్ధన్, సాయిస్రుజన్, సాత్విక్, సహస్ర, సాత్విక, హర్షిత్, పల్లవి, హర్షవర్ధన్, వీరంతా ఉత్తమ ప్రతిభ కనబరిచి, సీట్లు సాధించారు. అదే విధంగా ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ కి 10 మంది విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. వీరంతా కార్పొరేట్ కోచింగ్ సెంటర్ విద్యార్థులతో పోటీపడి మరీ సీట్లు సాధించారని యూనివర్సల్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ బాలరాజ్ పేర్కొన్నారు. అధ్యాపకులు అందించిన బోధనే తమ యూనివర్సల్ కోచింగ్ సెంటర్ విద్యార్థులకు మెరుగైన ఫలితాలను తెచ్చిపెట్టిందని చెప్పారు. తమ యూనివర్సల్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు ప్రతిభా కనబడటం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అంకిత భావం కలిగిన ఉపాధ్యాయులతో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడమే లక్ష్యంగా తమ యూనివర్సల్ కోచింగ్ సెంటర్ పనిచేస్తుందని చెప్పారు. విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన చేస్తూ అన్ని విధాలుగా విద్యార్థులను ప్రోత్సహిస్తూన్నామని చెప్పారు. విద్యార్థులకు ఉత్తమ భవిష్యత్తును అందించాలనే ఉద్దేశంతో విద్యాబోధన చేస్తున్నట్లు వివరించారు. కార్పొరేట్ కోచింగ్ సెంటర్లకు ధీటుగా



నాణ్యమైన విద్యను తమ యూనివర్సల్ కోచింగ్ సెంటర్ నుంచి అందిస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల బంగారు భవిష్యత్తును చక్కదిద్దాలనే లక్ష్యంతో తక్కువ ఫీజులతో విద్యను అందిస్తున్నామని చెప్పారు. గత 4 సంవత్సరాల నుండి తమ యూనివర్సల్ కోచింగ్ సెంటర్ ను నడిపిస్తున్నామని అన్నారు. మారుమూల ప్రాంతాల విద్యార్థులకు ఒక చక్కటి భవిష్యత్తును అందించాలనే లక్ష్యంతో తక్కువ ఫీజుతో నవోదయ కోచింగ్ ను ఇస్తున్నట్లు వివరించారు. ప్రతి సంవత్సరం అత్యధిక సీట్లతో తమ యూనివర్సల్ కోచింగ్ సెంటర్ ముంధంజలో దూసుకెళ్తుందన్నారు. అనంతరం నవోదయ విద్యాలయ, ఆల్ ఇండియా సైనిక్ ఫలితాల్లో సీట్లు సాధించిన 18 మంది విద్యార్థులను ఆయన అభినందించారు. సీట్లు సాధించిన తల్లిదండ్రులు కూడా సంతోషం వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం నవోదయ తరగతులు మే 1 నుంచి ప్రారంభమవుతాయని తెలిపారు. వివరాలకు 6302224279, 8885481117 సంప్రదించాలని యూనివర్సల్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ బాలరాజ్, యూనివర్సల్ కోచింగ్ సెంటర్ ఉపాధ్యాయులు ధనంజయ్ లు తెలిపారు.

## ఉప్పల్ ప్రెస్‌క్లబ్‌లో మీడియా ప్రతినిధులపై దాడి అప్రజాస్వామికం



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 1 (జనంసాక్షి) :** ఉప్పల్ ప్రెస్ క్లబ్‌లో మీడియా ప్రతినిధులపై బీజేపీ నాయకుల దాడి అప్రజాస్వామికమని మేడ్చల్ జిల్లా టియుడబ్ల్యుజే (ఐజేయు) అధ్యక్షుడు గడ్డమీది బాలరాజ్ అన్నారు. సోమవారం ఉప్పల్ లో జరిగిన సంఘటనను వ్యతిరేకిస్తూ ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు. ప్రజాస్వామిక వాదులందరూ ఈ సంఘటనను ముక్తకంఠంతో ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. మల్కాజ్గిరి బిజెపి పార్లమెంట్ అభ్యర్థి ఈటేల రాజేందర్ వెంటనే స్పందించి జర్నలిస్టులకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై దాడులకు పాల్పడిన బిజెపి నాయకులను, కార్యకర్తలను గుర్తించి కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలన్నారు. ఉప్పల్ ప్రెస్ క్లబ్ లో జరిగిన సంఘటనపై ఎన్నికల కమిషన్ స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోకుంటే రాష్ట్రవ్యాప్తంగా బిజెపి అభ్యర్థుల ఎన్నికల ప్రచారాన్ని అన్ని ప్రెస్ క్లబ్ లు అడ్డుకోవాలని సూచించారు.

## మున్సిపాలిటీ పరిధిలో మంచినీటి సమస్యను పరిష్కరిస్తాం

**శంషాబాద్, ఏప్రిల్ 1 (జనంసాక్షి)** శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో నీటి కొరతను నివారించడానికి 733733 6191 , 7337323577, ఏ ఈ నరేష్ ఫోన్ నెంబర్లు ను సంప్రదించాలని మున్సిపాలిటీ ప్రజలకు మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు సూచించారు.

## నన్ను నమ్ముకున్న కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా

### శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**వికారాబాద్ రూరల్, ఏప్రిల్ 01 (జనంసాక్షి) :** నన్ను నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి వారికి తోచిన సహాయాన్ని అందజేస్తానని వారి కుటుంబాలను విధిన పడకుండా చర్యలు తీసుకుంటానని తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు సోమవారం వికారాబాద్ క్యాంపు కార్యాలయంలో దారూర్ మండలం కెరెల్లి గ్రామానికి చెందిన యువకుడు బ్యాగరి సురేందర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గత జనవరిలో గుండె పోటుతో మరణించాడు. అతనికి బార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన వారి కుటుంబానికి అండగా ఉంటామని ఎన్నికల కోడ్ తర్వాత పిల్లలకు చదువు,అతని భార్య పుష్ప కు ఉద్యోగ పరంగా సహాయం చేస్తానాని హామీ ఇచ్చారు.అందుకు కుటుంబ సభ్యులు తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు దన్యవాదాలు తెలిపారు.

## నేడు సిఎంఆర్‌లో జరిగే బిఆర్ఎస్ సమావేశాన్ని విజయవంతం చెయ్యాలి

### శామీర్‌పేట్ మండల బిఆర్ఎస్ అధ్యక్షులు సుదర్శన్

**శామీర్‌పేట్ (జనంసాక్షి) :** మంగళవారం ఉదయం 11 గంటలకు అలియాబాద్ ఎక్స్ రోడ్‌లోని సీఎంఆర్ కన్వెన్షన్ లో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మేడ్చల్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులతో విస్తృత స్థాయి సమావేశానికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు, మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి విచ్చేస్తున్నందున శామీర్పేట మండల బిఆర్ఎస్ పార్టీమాజీ సర్పంచులు ఎంపీటీసీలు ఎంపీపీలు జడ్పిటిసి బిఆర్ఎస్ పార్టీ మండల అనుబంధ సంఘాలు ఉద్యమకారులు ప్రతి ఒక్కరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయ్యాలని శామీపేట మండల బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు విలా సాగరం సుదర్శన్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో డివిజన్‌ల మహిళా కాంగ్రెస్ కమిటీల నియామకం

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 1 (జనంసాక్షి) :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లో మహిళా కాంగ్రెస్ కమిటీల నియామకలను ఏర్పాటు చేశారు. తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత మొగిలిరావు ఆదేశాలతో, మేడ్చల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లక్ష్మీ అధ్యక్షతన సోమవారం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా హనుమంత రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో మహిళలకు అధిక ప్రాధాన్యత లభిస్తుంది అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించి దేశ పురోగతికి దోహదపడాలని సూచించారు. ప్రతి మహిళా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని కోరారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో



మహిళ ఓటర్లను ప్రభావితం చేయడానికి ప్రతి కాంగ్రెస్ మహిళకార్యకర్త తన వంతు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరా, కొలను రాజశేఖర్ రెడ్డి, షేక్ రఫీ బేగం, జాజుల రమ్య, నూతనంగా ఎన్నికైన డివిజన్ మహిళా నాయకురాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త వీర సైనికుని వలె పని చేయాలి

**మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర చంద్రమోహన్**

**వికారాబాద్ రూరల్ (జనంసాక్షి) :** చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చేవెళ్ల ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించడం కోసం చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు వీర సైనికుని వలె పనిచేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మహేశ్వరం కాంగ్రెస్ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర చంద్రమోహన్ పేర్కొన్నారు నగరంలోని రంజిత్ రెడ్డి నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల కాలంలోనే ఆరు గ్యారీ పథకాలను అమలు పడుకున్న ఘనత ముఖ్యమంత్రి నిర్వచనాటికే దక్కింది అన్నారు చేవెళ్ల నియోజకవర్గ పార్లమెంట్ ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి చేవెళ్ల



నియోజకవర్గం పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో అనేక అభివృద్ధి పనులు చేసి చూశారన్నారు ఆయన చేసిన పనులే రంజిత్ రెడ్డి గెలుపుకు సునాయాసం అన్నారు ఈ కార్యక్రమంలో గాజుల ఆనంద్ నీరటి జగన్ ముదిరాజ్ శివ తదితరులను రంజిత్ రెడ్డి సన్మానం చేశారు

# రంజిత్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తాం

## కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర చంద్రమోహన్

**మహేశ్వరం, ఏప్రిల్1 (జనంసాక్షి) :** చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్. జి.రంజిత్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపిస్తామని మహేశ్వరం నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర చంద్రమోహన్ అన్నారు. సోమవారం నాడు చంద్రమోహన్ ఆధ్వర్యంలో రంజిత్ రెడ్డి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా చంద్రమోహన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ లు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యము, గృహ జ్యోతి పథకం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ. 500 కే గ్యాస్, ఆరోగ్య బీమా ఐదు లక్షల నుండి 10 లక్షల వరకు పొడిగింపు, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 100 రోజుల్లోనే అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్న అన్నారు. నియోజకవర్గంలోని గ్రామ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలుస్తారని తెలిపారు. ప్రతి బూతుల లో భారీ మెజార్టీ వచ్చే విధంగా కార్యకర్తలు కృషి చేయనున్నట్లు తెలిపారు గత వంద రోజుల్లో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేస్తున్న తీరును ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తామని చెప్పారు. గత పది సంవత్సరాల టీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి అక్రమాలు కుటుంబ పాలన తప్ప మరి ఏ అభివృద్ధి చేయలేదన్నారు నేటి నుండి ప్రచారంలో ప్రతి ఒక్కరు పాల్గొని పార్లమెంటు ఎన్నికలు జరిగేంత వరకు రంజిత్ రెడ్డి గెలుపు కోసం కృషిచేయునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల ఆనంద్,నిరటి జగదీష్ ముదిరాజ్ శివ తదితరులు పాల్గొన్నారు.

# మొయినాబాద్ మండల్ పాస్టర్ల నూతన కమిటీ ఎన్నిక



**మొయినాబాద్, ఏప్రిల్ 01 (జనంసాక్షి) :** సోమవారం ఉదయం 11 గంటలకు మండల్ పాస్టర్ అసోసియేషన్లో ఉన్న పాస్టర్లు అందరూ ఎల్షధయి గాస్పల్ చర్చి మొయినాబాద్ లో సమావేశమై నూతన కమిటీ ఎన్నికలు నిర్ణయించడం జరిగాయి.చేవెళ్ల నియోజకవర్గం కమిటీ అధ్యక్షులు పి. అబ్రహం, ఎలక్షన్ కమిషనర్ జి .శామ్యూల్ వి.డానియల్, బ్రదర్ జాన్..ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికలో.క్రైస్తవ ఐక్యత కొరకు ఎన్నుకొనబడినవారు వీరే.రెవ.ఎం.ఎం. శామ్యూల్ అధ్యక్షులు, రెవ.ఎం.డానియల్ ఉపాధ్యక్షులు, రెవ.ఎం.రవి జాన్ కార్యదర్శి.రెవ.జి.మోసెస్,ఉప కార్యదర్శి,బ్రో.వై. ఇసాక్ మల్లేష్ కోశాధికారిగా ఎన్నుకోబడి ఉన్నారు ఇందులో అనేక సేవకులు హాజరు కావడం జరిగింది.

# గోశాల అభివృద్ధికి తనవంతు శాయశక్తుల కృషి

## తాండూరు గోశాల సేవా సమితి నూతన అధ్యక్షులుగా పట్లోళ్ల బాల్ రెడ్డి



**తాండూరు ఎప్రిల్ 1(జనంసాక్షి)** గోశాల అభివృద్ధి కి తన వంతు శాయశక్తుల కృషి చేస్తానని గోశాల సేవా సమితి నూతన అధ్యక్షులుగా పట్లోళ్ల బాల్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం తాండూర్ గోశాల సేవా సమితి నూతన అధ్యక్షులుగా పట్లోళ్ల బాల్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు .ఈ సందర్భంగా బాల్ రెడ్డి మాట్లాడుతూ గోశాల అభివృద్ధి కోసం తన వంతు శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. వేసవికాలం సందర్భంగా గోవులకు పచ్చగడ్డి దాన అవసరం ఉందని ఎవరైనా దానం చేయాలని కోరారు. మార్చి ఆరో తేదీన తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని తెలిపారు. అందరి సహాయ సహకారాలతో గోశాలను అభివృద్ధి తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు. నూతన కార్యవర్గాన్ని రెండు మూడు రోజుల్లో ప్రకటిస్తామని బాల్ రెడ్డి తెలిపారు. ప్రజల ఆశీస్సులతో గోశాల సేవా సమితి నిర్వాహకుల నిర్ణయం మేరకు అధ్యక్షులుగా నాకు అవకాశం రావడం సంతోషంగా ఉందని, అధ్యక్షుడిగా నేను మరియు మా సభ్యులతో కలిసి గోశాల సేవా సమితి అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. అనంతరం పలువురు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గోశాల సేవా సమితి ప్రధాన కార్యదర్శి కోట్రీక కిరణ్ కుమార్, కోశాధికారి మన్మోహన్ సారిడా, శెట్టి రమేష్ బి.గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన, మాజీ మంత్రి కేటీఆర్



**శంషాబాద్, ఏప్రిల్ 1 (జనంసాక్షి)** రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మనవరాలు వైష్ణవి పెళ్లిలో ఆదివారం మాజీ మంత్రి కేటీఆర్ సందడి చేశారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని జెడి కన్వెన్షన్ హాల్లో వైష్ణవి, నిఖిల్ గౌడ్ వివాహ వేడుకలో మాజీ మంత్రి కేటీ రామారావు, మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ లు పాల్గొన్నారు. అనంతరం మధూవరులను ఆశీర్వదించారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు కలిసి ఫోటోలు దిగారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్తీక్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకటేష్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు మహేందర్ రెడ్డి,నిరటి రాజు ముదిరాజ్, మంచర్ల శ్రీనివాస్, గణేష్ గుప్తా, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్‌ను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలి

## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్

**ఎల్బీనగర్, ఏప్రిల్ 1( జనం సాక్షి) :** రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ అన్నారు, ఎల్బీనగర్ నియోజకవర్గంలో పలు మసీదుల వద్ద ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో మిద్దెల జితేందర్ పాల్గొని ముస్లిం మైనార్టీ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ముస్లిం మైనార్టీలు రంజాన్ పండుగను ఘనంగా జరుపుకోవాలని కోరారు. ఇఫ్తార్ విందులో మతీన్ షరీఫ్ , మహ్మద్ వాజిద్ మహేక్, మహమ్మద్ మూస ఖాసీం , బండారి సురేందర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# మృతిని కుటుంబానికి ఆర్థిక సాయం



**బషీరాబాద్, ఏప్రిల్ 01 (జనంసాక్షి) :** బషీరాబాద్ ఎంపీడీవో కార్యాలయంలో సబ్ ఆర్డినేట్ గా విధులు నిర్వహిస్తు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన సంఘటన తెలుసుకొని ఎంపీడీవో రాఘవులు ఆర్థిక సహాయంగా 20వేల రూపాయలు కుటుంబ సభ్యులకు అందజేసి ఆ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ రమేష్, సూపర్డెంట్ విజయ్ కుమారి, జూనియర్ అసిస్టెంట్ షేరా?న్, జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల జూనియర్ అసిస్టెంట్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లిలో మార్వాడి యూనివర్సిటీ అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం ప్రారంభం




**కూకట్ పల్లి, ఏప్రిల్ 01(జనంసాక్షి):** గుజరాత్ రాష్ట్రం రాజ్ కోట్ లోని మార్వాడి యూనివర్సిటీ అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయాన్ని అక్షర ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ భాగస్వామ్యంతో హైదరాబాద్ కూకట్ పల్లిలో సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మార్వాడి యూనివర్సిటీ ప్రో వయిస్ ఛాన్సర్ డాక్టర్ ఆర్ బీ జడేజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వము నుండి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డు గ్రహించిన అత్యంత తక్కువ కాలేజీల్లో మార్వాడి యూనివర్సిటీ ఒకటి అని తెలియజేశారు. 480 పైచిలుకు కంపెనీలు, క్యాంపస్ ఇంటర్వ్యూ చేయడం గర్వకారణంగా భావిస్తున్నామన్నారు. 54 దేశాలకు చెందిన అంతర్జాతీయ విద్యార్థులు, 22 రాష్ట్రాలకు సంబంధించిన విద్యార్థులు మార్వాడి యూనివర్సిటీలో చదువుతున్నారన్నారు. అత్యున్నతమైన నాణ్యతా ప్రమాణాలతో కూడుకున్న కంప్యూటర్ ల్యాబ్స్, లైబ్రరీ క్వాలిఫైడ్ అధ్యాపకులతో విద్యను అందిస్తున్నామన్నారు. తెలుగు రాష్ట్రాల విద్యార్థుల కోసం ప్రత్యేక హాస్టల్ భోజన వసతి కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అక్షర ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ మేనేజింగ్ డైరెక్టర్ కన్యాపురి శ్రీనివాసులు, డైరెక్టర్స్ సుధాకర్ రెడ్డి, బ్రహ్మారెడ్డి, రఫీ, కిరణ్, శివ తదితరులు పాల్గొన్నారు.

# వీరభద్ర స్వామి, నవగ్రహ దేవత విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 01( జనం సాక్షి) :** చింతల్ డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ నగర్ లోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం నందు నిర్వహించిన శ్రీ భద్రకాళీ సహిత వీరబ్రహ్మేంద్రస్వామి, కాలభైరవ సహిత నవగ్రహ దేవతా విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలకు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవార్లను తెలంగాణలో వివిధ రూపాలలో కొలుస్తారన్నరు, ఆలయాలలో భక్తితో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మూల బసవరాజ్, కళ్యాణ్ రావు, రాజప్ప, రాజయ్య, స్వామి, రామస్వామి, ప్రకాష్, జక్కుల కృష్ణ యాదవ్, పోలే శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మదీనాగూడ శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో
# ఎమ్మెల్యే అరికపూడి ప్రత్యేక పూజలు



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 01 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం హఫీజ్పేట్ డివిజన్ పరిధి మదీనాగూడ లో గల శ్రీ మల్లికార్జున స్వామి, శ్రీ భ్రమరాంబదేవి, శ్రీ కేతమ్మ దేవతల కళ్యాణ మహోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ కమిటీ పిలుపుమేరకు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పార్టీ ముఖ్య నేతలతో కలిసి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో శ్రీ భ్రమరాంబ, కేతమ్మ సహిత శ్రీ మల్లికార్జునస్వామి దేవాలయం రూపుదిద్దుకోవడం ఎంతో శుభసూచకమని, ఇందులో భాగంగా మదీనాగూడ లోని ఈ ఆలయంలో కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని కన్నుల పండుగగా నిర్వహించడం ఎంతో హర్షించదగ్గ విషయం అన్నారు. బ్రహ్మ విష్ణు మహేశ్వరులలో శివుడి స్థానం ప్రత్యేకమైనదని... మహాదేవుడిగా సమస్త లోకాలు నిత్యం ఆరాధించే ఆ బోళా శంకరుడే దివి నుండి భూమికి దిగివచ్చి మదినగూడలో కొలువైయున్నాడా అనేంతగా కళ్యాణ మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయం అన్నారు.

ఆ మహా శివుడి ఆశీస్సులు, ఆది దేవుని కృపా కటాక్షములు మదీనాగూడ, హఫీజ్పేట్ డివిజన్ తద్వారా శేరిలింగంపల్లి నియోజకవర్గంపై ప్రసరింపజేసి ప్రజల సంక్షేమాన్ని, నియోజకవర్గ అభివృద్ధిని, భక్తి భావాన్ని వరాలుగా ప్రసాదిస్తారని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. ఆధ్యాత్మిక చింతల ద్వారా భక్తి భావం... తగనుగుణంగా సత్ప్రవర్తన, మంచి ఆలోచన ధోరణి పెరిగి సహృద్భావ వాతావరణం పెంపొందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో హఫీజ్పేట్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాలింగ్ గౌతమ్ గౌడ్, మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్, పార్టీ నాయకులు ధాత్రీనాథ్ గౌడ్, రామకృష్ణ గౌడ్, మహేందర్ ముదిరాజ్, సాయి గౌడ్, వెంకటేష్ గౌడ్, బాబు మోహన్, మల్లేష్, జనార్దన్, శ్రీనివాస్ గౌడ్, తిరుమలేష్, మధుకర్, మల్లేష్ యాదవ్, బాలరాజ్, బీరప్ప యాదవ్, కిషోర్, వేణు గౌడ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామదేవతల ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి



**శంకర్పల్లి ఏప్రిల్ 01 (జనంసాక్షి) :** గ్రామదేవతల ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామెన భీమ్ భరత్ అన్నారు. శంకర్పల్లి మండలం పిల్లిగుండ్ల గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి బీరప్ప స్వామి జాతర కార్యక్రమంలో చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ పామేన భీమ్ భరత్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో గ్రామ దేవతలకు సంబంధించిన జాతర కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించాలని సూచించారు. గ్రామదేవతల ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యవర్గ కార్యదర్శి ఉదయ మోహన్ రెడ్డి, పీసీసీ కార్యదర్శి సురేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, శంకర్పల్లి మాజీ ఎంపీటీసీ ఎజాస్, కౌన్సిలర్లు శ్రీనివాస్ రెడ్డి, పిల్లిగుండ్ల మాజీ ఉపసర్పంచ్ ధరణి ఐలయ్య, శంకర్పల్లి సొసైటీ వైస్ చైర్మన్ సంజీవరెడ్డి, బయన్న గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మహనీయుల జయంతి ఉత్సవాలను
# చైతన్యస్ఫూర్తిగా జరుపుకుందాం

**ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి : దళిత ప్రజా సంఘాల విజ్ఞప్తి**



**తాండూరు, ఏప్రిల్ 1(జనంసాక్షి) :** ఏప్రిల్ నెలలో జన్మించిన మహనీయుల వారి ఆశయాలను ఆలోచనలను ఏప్రిల్ ఒకటో తేదీ నుండి నెల చివరి వరకు ఊరు వాడ మనిషి మనిషికి బోధిద్దాం మహనీయులు కోరుకున్న మనుషుల మధ్య అసమానతలు లేని అన్యాయాలు దోపిడీలు కులము కుల వివక్ష లేని మానవియ సమాజాన్ని మనిషిని మనిషి గౌరవించే మనిషిని మనిషి ప్రేమించే సమాజాన్ని నిర్మిద్దాం ప్రజలందరూ ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా సాంస్కృతికంగా అభివృద్ధి జరగడానికి పోరాడుదాం ఏప్రిల్ 5న బాబు జగజీవన్ రావ్ ఏప్రిల్ 11న మహాత్మ జ్యోతిరావు పూలే ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మించారు. వారి యొక్క అడుగుజాడల్లో నడుద్దాం. వారి జయంతులను విజయవంతంగా జరపడానికి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ప్రజలు మేధావులు విద్యావంతులు కవులు కళాకారులు పాల్గోనాలని కోరారు. ఈ మహనీయుల జయంతులను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బుగ్గప్ప, ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనారిటీల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కొత్తూరు చంద్ర, ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు బలరాం, అంబేద్కర్ పూలే సంఘం అధ్యక్షులు ఎం రఘుపతి, జై భీమ్ విస్తరణ కమిటీ అధ్యక్షులు జే నరేష్ ,దళిత సేన అధ్యక్షుడు డి రాజ్ కుమార్, బాబు జగ్జీవన్ రావు సంఘం నాయకులు సిహెచ్ రవి, రాజకీయ సీనియర్ నాయకులు వై రాములు, మరియు ఎం నర్సింలు, వెంకట్, వై దస్తప్ప తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామ్‌నగర్‌లో లక్ష్మారెడ్డి పర్యటన



**కాప్రా, ఏప్రిల్ 1 (జనంసాక్షి) :** కాప్రా డివిజన్ పరిధిలోని శ్రీ రామ్ నగర్ లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కాలనీ వాసులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. కాలనీ వాసులు ఎదుర్కుంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్ల లేదా బిటి రోడ్లు నిర్మించాలని కాలనీవాసులు తెలియజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో చర్చించి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను విధిగా పరిష్కరిస్తానని తెలిపారు. తనను భారీ మెజారిటీ గెలిపించిన ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, కాలనీ అధ్యక్షుడు పెంట రెడ్డి, లక్ష్మి నారాయణ, జగ్గ రెడ్డి, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రవేత్తలకు న్యూటన్, విలియం హార్వేలకు నివాళులు



**కాప్రా, ఏప్రిల్ 1 (జనంసాక్షి) :** తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో ప్రముఖ శాస్త్రవేత్తలు ఐజాక్ న్యూటన్ వర్ధంతి, విలియం హార్వే జయంతిలను పురస్కరించుకొని సోమవారం కమలానగర్ లోని సిపిఎం జిల్లా కార్యాలయంలో శాస్త్రవేత్తల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూప్ సభ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. ప్రముఖ విజ్ఞాన వేత్త జయప్రకాష్ సామాజిక ఉద్యమ నేత కేకే ప్రసాద్ బాబు మాట్లాడుతూ.. ఐజాక్ న్యూటన్ పేదరికంలో పెరిగి ఆ తర్వాత కాలంలో విద్యాభ్యాసంలో నైపుణ్యత సంపాదించారన్నారు. ముఖ్యంగా గురుత్వాకర్షణ శక్తి గురించి అనేక ప్రయోగాలు చేసి ఎన్నో సైద్ధాంతిక విషయాన్ని వెలుగులోకి తెచ్చారని గుర్తు చేశారు. కేకే ప్రసాద్ బాబు మాట్లాడుతూ.. విలియం హార్వే మానవ శరీరం శాస్త్రం పురోభివృద్ధి చెందటానికి ఆయన ప్రయోగాలు ఎంతో దోహదపడ్డాయని అన్నారు. ముఖ్యంగా గుండె దాని ద్వారా రక్త ప్రసరణ ధమనులు, సిరలు ద్వారా జరుగుతుందని ఆయన రుజువు పరిచారనీ తెలిపారు. యాదగిరిరావు మాట్లాడుతూ.. అనేక మంది శాస్త్రవేత్తలు కృషి ఫలితం గానే శాస్త్ర సాంకేతిక రంగాల్లో ప్రపంచం ముందుకు నడుస్తుందని అన్నారు. అనంతరం సభ్యులు శాస్త్రవేత్తల చిత్రపటాలకు పూలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కోమటి రవి, నర్సింగరావు, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, గౌస్య, శారద, కేకే ప్రసాద్ బాబు, జయప్రకాష్, లక్ష్మయ్య, శివప్రసాద్, పి బి చారి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు జ్ఞాపకాలను అందజేస్తున్న నారాయణ హైస్కూల్ ప్రిన్సిపల్



**అల్వాల్, ఏప్రిల్ 01 (జనంసాక్షి) :** ఓల్డ్ ఆల్వాల్ నారాయణ హై స్కూల్ విద్యార్థులు పంజాబీ కమిటీ హాల్లో సోమవారం 9వ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు పలు జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ వీడ్కోలు పలికారు. అనంతరం విద్యార్థులు పలు రకాల క్విజ్ పోటీలు ఆటల పాటలతో అలరించారు. కొత్త సంవత్సరం నకు స్వాగతం పలుకుతూ పాత అకాడమిక్ ఇయర్ కు వీడ్కోలు జరుపుతూ ఆనందోత్సవాల మధ్య నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉమా, ఉపాధ్యాయులు శైలజ, రామకృష్ణ, పద్మ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.